అనుమానాలకు దూరంగా ఉండండి. నిశ్చయంగా అనుమానం (మనం మాట్లాడే) మాటల్లోనే అత్యంత అసత్యమైనది, దుర్మార్గమైనది

అబీ హురైరహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికారు: అనుమానాలకు దూరంగా ఉండండి. నిశ్చయంగా అనుమానం (మనం మాట్లాడే) మాటల్లోనే అత్యంత అసత్యమైనది, దుర్మార్గమైనది. మరియు మీరు ఒకరిని గురించి ఒకరు ఆరాలు
తీయకండి; ఒకరిపైనొకరు గూఢచర్యం చేయకండి; ఒకరిపైనొకరు అసూయ చెందకండి; ఒకరినొకరు వదిలివేయకండి (సంబంధాలు తెంచుకోకండి); మరియు మీరు ఒకరినొకరు అసహ్యించుకోకండి.
మరియు ఓ అల్లాహ్ దాసులారా సోదరులుగా ఉండండి. [ప్రామాణికమైన హదీథు] [అల్ బుఖారీ మరియు ముస్లిం నమోదు చేసినారు]

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ హదీసులో ముస్లిముల మధ్య శతృత్వానికి, విభేదాలకు దారితీసే కొన్ని విషయాలను నిషేధిస్తున్నారు మరియు వాటిపట్ల హెచ్చరిస్తున్నారు. వాటిలో ఈ క్రింద పేర్కొనబడినవి ఉన్నాయి: (అల్ జన్న్) “అనుమానము” – ఇది హృదయంలో సరియైన ఆధారం ఏదీ లేకుండా (ఇతరుల పట్ల) కలిగే ఒక ఆరోపణ. ఇది స్పష్టంగా ఒక అబద్ధపు ప్రకటన. మరియు (“అత్తహస్సుస్”): ఇది ప్రజల ఆంతరంగిక విషయాలలోనికి కళ్ళు మరియు చెవుల ద్వారా తొంగి చూడడం. (వారి ఆంతరంగిక విషయాలను గురించి ఆరా తీయడం). మరియు (“అత్తజస్సుస్”): ఇది దాచిపెట్టబడిన విషయాలలోనికి గూఢచర్యం చేయడం; అతి సాధారణంగా చాలా సార్లు ఇది (లోకుల) చెడు పట్ల అయి ఉంటుంది. మరియు (“అల్ హసద్”): ఇది ఇతరులకు కలిగే అదృష్టాన్ని చూసి, లేక వారి సిరిసంపదలను, వారి ఆడంబర జీవితాన్ని చూసి ఓర్వలేకపోవడం, అసూయ చెందడం. మరియు (“అత్తదాబుర్”) గురించి: “అత్తదాబుర్” అంటే ఒకరి నుంచి ఒకరు దూరమైపోవడం, ఒకరంటే ఒకరు ముఖం తిప్పేసుకోవడం – సలాం చేసుకోవడం, ఒకరింటికి ఒకరు వెళ్ళి కలవడం, మంచిచెడ్డలు విచారించడం, మొదలైనవి అన్నీ వదిలి వేయడం. మరియు (“అత్తబాఘదూ”): అంటే ఒకరినొకరు అసహ్యించుకోవడం, దూరంగా ఉంచడం, అమర్యాదగా ప్రవర్తించడం, వారికి హాని కలిగించడం. తరువాత ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం – ముస్లిముల మధ్య సమన్వయం, సఖ్యత పెంపొందింపజేసే ఒక సమగ్ర వాక్యాన్ని పలికారు – ఓ అల్లాహ్ దాసులారా! సోదరులై ఉండండి అని. సహోదరత్వం అనేది బంధుత్వాలలో చోటుచేసుకునే పొరపొచ్చాలను నయం చేసే ఒక బంధం. అది బంధుత్వాల మధ్య ప్రేమను, సామరస్యాన్ని, ఐకమత్యాన్ని పెంపొందిస్తుంది, బలాన్ని చేకూరుస్తుంది.

https://sunnah.global/hadeeth/te/show/5332


النجاة الخيرية
ALNAJAT CHARITY


لجنة الدعوة الإلكترونية
EDC
E-Da'wah Committee